పెళ్ళివారి ఇల్లు కళకళలాడుతున్నది. ఇంటిచుట్టూ షామియానా పందిరి వేస్తున్నారు. ఒక ప్రక్క కళ్యాణవేదిక సిద్ధపరుస్తున్నారు చుట్టూ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. మరి కాసేపట్లో దేదీప్యమానంగా ''కళ్యాణవేదిక'' తయారయింది రాత్రి పదకొండు గంటలకు ముహూర్తం

లోపల పెళ్ళికూతురు జ్యోతికి ముస్తాబు చేస్తున్నారు, ముత్తయిదువులు.

''వాసంతిగారూ ! త్వరగా తీసుకురావాలి'' గట్టిగా అరిచింది కమల.

పెళ్ళికూతురి కళ్యాణ తిలకం సరిదిద్దుతూ, ఇంకో అమ్మాయి బుగ్గన దిద్దిన చుక్కను సరిజేస్తూ రాగం అందుకున్నది —

''చక్కని చెక్కిళ్ళ చుక్కెందుకె. .'' అని. మల్లెపూల బుట్టను పట్టించుకొంటున్న జ్యోతి వదినగారు వాసంతి అందుకొన్నది —

''చందమామలో నలుపున్నందుకు,
చినదానికి ఆ సిగ్గందులకె,
మనసులోని మరులున్నందులకె'' అంటూ

అందరూ గలగలా నవ్వుతూంటె,

ఎవరో పెద్ద ముత్తయిదువు అక్కడికి వస్తూ ''ఇంకా అవలేద్రా! ఏం మనుషుల్రా, ఇంతసేపా పెళ్ళికూతుర్ని వేయడం'' అంటూ బుగ్గలు నొక్కుకొన్నది.

ఇంతలో తలా ఒకరూ వచ్చి, 'నిజమేనర్రా' అంటూ వంతపాడారు.

''మామ్మలూ!కాసేపాగండి.మా జ్యోతి అందం అప్పుడు చూడండి'' అంది కమల, మల్లెల మాల జడలో ఏ విధంగా అమర్చాలో చూసుకుంటూ

'నిజమే'అని పెళ్ళికూతుర్నిచూచి నవ్వుకుంటూ వెళ్ళిపోయారు వాళ్ళు

''ఏవమ్మా!మరదలా, మాట్లాడవు అమ్మాయి గారి ధ్యాసంతా మా తమ్ముడుగారిమీదనే'' వాసంతి జ్యోతి చుబకం పట్టుకొని హాస్యమాడుతుంటే — అందులో ఒకమ్మాయి ''వాసక్కా ! జ్యోతి ఆలోచనలన్నీ'రేపటిరేయి' కోసమే'' అంది కొంటెగా

అందరూ పకపకా నవ్వుతుంటే, జ్యోతికి మాత్రం తన పెళ్ళికి తండ్రి, అన్నగారు, తల్లి, వదిన పడిన శ్రమ తలుచుకొంటుంటే ఇంత సంబరంలోనూ, మనస్సు కలుక్కుమంటూనే వుంది. తనవాళ్ళ శక్తి, యుక్తులు పణంగా పెట్టి తను వద్దని ఖండిస్తే తనని బ్రతిమలాడి ఈ పెళ్ళికి సమ్మతించేవరకు తనను విడిచిపెట్టలేదు. తనని చిన్నప్పటినుంచి మేనరికం అనంత్‌కి, తనకి పెళ్లి జరగాలని ఇరుప్రక్కల పెద్దవాళ్ళు అనుకునేవారు. అలాగే తమ ఇరువురి మనసులు కూడా కలిసి తీయని అనుభూతులు తమతోపాటు అవీ పెరిగి పెద్దవి అయినాయి. తీరా లగ్నాలు పెట్టుకొని మాట్లాడుకుందామని అనేసరికి, తనకి ఇస్తామన్న రెండు ఎకరాలు అమ్మి క్యాష్ అప్పటికప్పుడు మొత్తం చేతిలో పెడితేనేకాని ఈ పెళ్ళి జరగదు అన్నారు.

తల్లి కుమిలిపోతుంటే, తండ్రి నిస్సహాయంగా బాధపడుతుంటే, అన్న సుధాకర్ రోషాభిమానాలు ఒకప్రక్క ఇంకోప్రక్క జ్యోతి బంగారు భవిష్యత్తుల మధ్య సంఘర్షణలకి మనసు లోనవుతుంటే ఆఖరికి బాంధవ్యానికి బందీ అయి అందర్నీ ఎన్నో విధాల కూడగట్టి ఆఖరికి ఈ పెళ్లి స్థిరపరిచాడు జ్యోతిని అనునయించే అనంత్ చూపులలో తనపట్ల ఆ ఆరాధనా భావం చూడగానే అన్నీ మరిచి అతని చూపుకు వివశురాలైంది జ్యోతి మనసు అందరి పలకరింపులుకి ఒకప్రక్క, ఒకప్రక్క పెళ్ళి నిశ్చయానికి తనవాళ్లు పడ్డ వేదనకి బాధ పడుతూ, అంతలోనే అనంత్ రూపు గుర్తుకు రాగానే, మనస్సును జోకొట్టి పెదవుల మీదకు చిరునవ్వు తెచ్చుకుంది జ్యోతి.

'వాసూ!' అని ఎంతో హడావుడిగా పిలుస్తూ ఏదో పనిమీద అక్కడికి వచ్చిన సుధాకర్, 'గౌరి పూజకు ముహూర్తం వేళయింది' అని ప్రవేశించిన తల్లి సుభద్రమ్మగారు, మరికొంత మంది వచ్చి జ్యోతిని చూచి తృప్తిగా నవ్వుకున్నారు.

మల్లెలు జడ పొడవునా అమర్చి ఆఖరిలో అందంగా ముడిపెడుతూ ఒక పొడవునా ఒకసారి స్పృశించి వదిలేసింది. నొసటికి పట్టిన చెమట తుడుచుకుంటూ జ్యోతిని చూచింది తృప్తిగా కమల.

నొసట కళ్యాణ తిలకం, పిరుదుల దాటుతున్న మల్లెల జడ, ఆ మల్లెలపైన వింతైన దేదీప్యమానంగా రకరకాల శిరోజా భరణాలు, కొనదేలిన నాసిక, నాసికను అంటిపెట్టుకొని వున్న ముక్కెర, దానిని అంటుకొని సన్నటి చైను చెవి దగ్గరకు వెళ్లింది. చక్కటి నల్లని చుక్క, ఎఱుటి బెనారస్ పట్టుచీర, పసిమి వన్నెలో అలరారుతున్న ఆ శరీరానికి రకరకాల అందమైన ఆభరణాలు



# జ్యోతి

పి. పద్మావతి

పురూప లావణ్యంతో, సౌందర్యంతో, జ్యోతి ప్పుడే పాలకడలిలో ఉద్భవిస్తున్న శ్రీలక్ష్మిలా వుంది

ఇంతలో ఎవరో మగవాళ్ళ హడావుడిగా చ్చి 'సుభద్రమ్మగారూ! అంకురార్పణకు అవుతున్నదట త్వరగా రావాలి పురోహితులుగారు ొందర చేస్తున్నారు' అంటూ వచ్చారు

అందరూ కంగారుగా పందిట్లోకి నడిచారు

సుధాకర్ జ్యోతిని సమీపించాడు చుట్టూ ున్నవాళ్ళు దూరంగా తొలగిపోయారు అనురాగాన్ని కనులలో వర్షింపజేస్తూ.

''జ్యోతి! నీవు అదృష్టవంతురాలివమ్మా'' అన్నాను సుధాకర్

మెల్లిగా కళ్ళు పైకెత్తింది జ్యోతి

'అన్నయ్యా! నాకు అందబోతున్న అదృష్టం వెనక నీ శ్రమ, తపన నేను మరవలేను' జ్యోతి కంఠం కించిత్ వేదనగా ధ్వనించింది

''ఛ, ఛ పిచ్చిపిల్లా! నా బంగారు తల్లికి అన్నీ ందేహాలే ఇదిగో యిలా చూడు యిన్ని పాట్లు దేనికోసమనుకున్నావు రేపు వదినకు ఆడపిల్ల పుట్టిందనుకో, అదీ వదిన పోలికతో పుడితే ఇక నా పని గోవిందా! అందుకే నీకు కొడుకు పుట్టాలి ాన్ని వాడికి అంటగట్టాలి అదీ సంగతి అసలు ప్లాను'' మెల్లిగా రహస్యంగా చెల్లెలి చెవిలో హాస్యంగా అంటున్న అతని తీరుకి అందరూ గొల్లుమంటూ నవ్వసాగారు

చమత్కారంగా, ఛలోక్తి విసురుతున్న అన్నగారి ధైనానికి, అతని విశాల హృదయానికి కరిగిపోతూనే నవ్వొచ్చింది జ్యోతికి

# జ్యోతి

కాసేపట్లో పెళ్ళికూతుర్ని గౌరి పూజకు తీసుకురమ్మంటూ కబురు

అంతా కోలాహలంగా నిండిపోయింది మగ పెళ్ళివారిని ఎంతో అట్టహాసంగా పందిట్లోకి ఆహ్వానిస్తున్నారు బాణాసంచా ఒక్కమారుగా కళ్ళు మిరిమిట్లుగొలుపుతూ ప్రేలసాగేయి పెళ్ళికూతుర్ని గౌరి పూజ దగ్గరకు తీసుకువచ్చారు

బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణలతో గౌరి పూజ జరుగుతున్నది

ఇంతలో చిన్నగా గుసగుసలు ప్రారంభమయినవి ఆరి కాసేపట్లో పెద్దగా కలకలం తల వంచుకొని దీక్షగా చేస్తున్న పూజలో ఏకాగ్రత నిల్పిన జ్యోతి చెవులకు సోకింది ధ్వని

'బావగారూ! గొడవ పడకండి అనుకున్న టైముకు బేరగాళ్ళ వస్తామన్నారు, రాలేదు అందుకని ఆ పొలం అలాగేవుంది అది ఎలాగైనా మీ కోడలకు చెందినదే దానిపేరనే వుంది అది మీరే అమ్ముకుని డబ్బు చేసుకోండి కాదంటే తరువాత నేను చూస్తాను ఎలాగైనా అన్న ప్రకారం అనుకొన్న డబ్బు మీ చేతికి ఇస్తాను కాదనకండి ఇంతమందిలో పెళ్ళిపీటలమీద గొడవ దేనికి' ఆడపిల్లను కన్న నేరానికి ఆ పిల్ల పెళ్ళి కోసం తన ప్రతి రక్తబిందువును చమటగామార్చిన అభాగ్యజీవి, విజయరామయ్యగారి దీనాతిదీనమైన వేడికోట అది

'ఊహు! వీల్లేదయ్యా! మాట ప్రకారం అన్నీ జరిగిపోవాల్సిందే లేకుంటే నాకు మా పెద్ద విరాకు ఇప్పటికి అయినా మించిపోయింది లేదు ఈ క్షణాన పెళ్ళి ఆపుచేయిద్దాం మీకు డబ్బు ఎప్పుడు సర్దుబాటు అయితే, అప్పుడే ఈ పెళ్ళి' కొడుకును కన్న ఆ తండ్రి విజయగర్వంతో చిద్విలాసంగా చూస్తూ అన్నాడు

పందిరి అంతా సందడితో నిండిపోయింది అంతా రకరకాల వ్యాఖ్యానాలతో, కొంతమంది మగపెళ్ళివారిని, కొంతమంది ఆడపెళ్ళివారిని విమర్శించసాగారు

సుధాకర్ 'మావయ్యా!' అంటూ జాలి గొలిపే విధంగా ఏదో చెప్పసాగాడు

పెళ్ళికొడుకు అనంత్ స్థాణువై నుంచుని పోయాడు, ఏమాలోచించాలో అర్థంకాని వాడిలా

చేస్తున్న పూజను ఆపి విభ్రాంతిగ చూస్తున్న జ్యోతి కనులలో ఒక్కసారిగా రోషాగ్ని జ్వాల ఎగసింది ఆడవాళ్ళ సహితం ఈ వినోదాన్ని సిగ్గును, భయాన్ని విడిచి చూడసాగేరు

పెద్దమనుషులు ఎవరో శతవిధాః పెళ్ళికొడుకు తండ్రిని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నారు

స్వర్ణ ప్రతిమలా కూర్చున్న జ్యోతి చివాలున లేచింది ముందుకు పడిన జడను వెనక్కి విసిరేస్తూ సిగ్గును, అవమానాన్ని వెనక్కి నెట్టివేస్తూ చరచరా వాళ్ళ దగ్గరకు వచ్చింది

'నాన్నా! అన్నయ్యా! అందరూ ఆగండి. ఇహ ఈ పెళ్ళి జరిగేది కల్ల' వీణలాంటి స్వరం ఒక్కసారి కఠినంగా ధ్వనించింది

అసలే పెళ్ళికొడుకు తండ్రిని బ్రతిమాలి పెళ్ళి కానివ్వాలని చూస్తున్న పెద్దమనుషులంతా నిర్ఘాంతపోయారు, జ్యోతి హెచ్చరింపుకు కొంత మందికి మతిపోయినట్లుగ వుంది

తండ్రి కనుసైగజేస్తున్నా, అన్నగారు అనునయించాలని ప్రయత్నిస్తున్నా పట్టించుకోకుండ, రోషాభిమానాలు కంఠంలో చిందులేస్తుంటే —

'ఇప్పటివరకు నా పెళ్ళికోసం మీరు పడుతున్న అగచాట్లు నాకు తెలుసు తెలిసే మీ అందరి ఆనందం కోసం నోరు మూసుకొని సిద్ధపడ్డాను ఇందులో నా స్వార్థం కూడా జత కలిపాను. ఇప్పుడు ఈ పరిస్థితిలో మీరందరూ వాళ్ళను ఒప్పించి, ఇంకా మీ ఆస్తి నంతా ధారపోసి నాకు పెళ్ళి చేస్తే నాకు ఆనందాన్ని ఇవ్వదు అప్పుడు నేను అనుభవించేది అనురాగాల వాలమైన వైవాహిక జీవితం కాదు, కేవలం కోరికల వత్తిడికి లొంగి పశుత్వానికి ఆలవాలమైన జీవితం అవుతుంది అటువంటి సుఖం నా కొద్దు

పెళ్ళి అంటే ఇరువురి అనురాగాల సుధ పంట అంతేకాని ఒకరని యాచించి తీసుకొ దానం కాదు అటువంటి భిక్ష నా కొద్దు. స్థిరంగా, నిర్మలంగా పలుకుతున్న జ్యోతి పలుకు అందర్ని ఆశ్చర్యచకితుల్ని చేయసాగేయి

జ్యోతి చూపులు ఒక్కసారిగా అనంత్ వై తిరిగినాయి ఆ చూపులో అసహ్యం కొట్టవచ్చినట కనిపిస్తోంది

'అనంత్. ''ఈనాటి స్త్రీ ప్రగతిపథం'' పాటి ''స్త్రీ'' విలువలు పెంచడానికి చూస్తున్న ''వరకట్న'' దురాశను గురించి దిగంతాలు వ్యాపి


## సాంకేతిక విజ్ఞాన గ్రంథములు

విశ్రాంతి సమయంలో ఇంట్లోనే వుండి ఆయా పనిముట్లను సరిచేసుకునే వారికి, విద్యా సంస్థలలో చేరి విద్యనభ్యసించేవారికి, వివిధ సంస్థలలో పని చేసుకునేవారికి అతి సులభముగా అర్థమయేటట్లు చిత్రాలతో వివరించివున్నాము. ప్రతి ఇంటా వుండి అందరికీ ఉపయోగపడే ఉత్తమ గ్రంథములు

| | వెల రూ. | | వెల రూ. |
|---|---|---|---|
| ట్రాన్సిస్టర్ రిపేరింగ్ | 3-50 | వాల్వు రేడియో రిపేరింగ్ | 10-00 |
| ట్రాన్సిస్టర్ రేడియో | 3-50 | టేప్ రికార్డర్ | 5-25 |
| హౌస్ వైరింగ్ | 5-75 | టి వి మెకానిజం | 5-25 |
| మోటార్ రీవైండింగ్ | 5-25 | మోటార్ మెకానిజం | 6-00 |

మీరు పుస్తకాలకు ఆర్డర్ చేసేటప్పుడు పుస్తకాల వెలలో తప్పనిసరిగా సగం అడ్వాన్సుగా పంపాలి మిగతా సొమ్ముకు వి.పి.గా పంపుతాము.

Also learn all our National Languages in 30 days through your mother tongue

Balaji Publications
103, Pycrofts Road, Madras-600 014

నరకు ప్రశ్నిస్తోంది దానికి ఈ వ్యవస్థ ఇచ్చే సమాధానం ఎక్కడ? ఇవ్వాడు మన విషయం మాట్లాడుకుందాం. మీరు ఎమ్. ఎ. చదువుకున్నారు. మీతోపాటు నేనూ ఎమ్. ఎ. అయ్యాను. మీరు లెక్చరర్ జాబ్ చేస్తున్నారు. నేను చేస్తున్నా. మీ ఆస్తి కంటే ఎక్కువగానే మావాళ్ళు నా కిస్తామన్నారు. మరి దేనిలో మీరు నాకంటే అధిక్యత. స్త్రీ కంటే మగవారు బలిష్ఠులు. కాని ఈనాటి ఆడదానికి ఆత్మవిశ్వాసం మెండు. దాని దృఢత్వం ముందు మీరు దుర్బలురు.

'అనంత్!' జ్యోతి కంఠం క్షణంపాటుచలించింది. మిమ్మల్ని ప్రేమించిన నేరానికి కొద్దికాలంపాటు నాలో గాయం రేగుతూనే ఉంటుంది. ఇదుగో...'

నుదుటెని బాసికం తీసి, అతనివైపు విసిరేస్తూ వడిగా వెనుతిరిగింది, వెళ్ళడానికి —

ఇంతలో సుభద్రమ్మగారు ఫిట్ వచ్చి పడిపోయారని వార్త. అందరూ కంగారుగా అటు పరుగులెత్తారు.

సుభద్రమ్మగారికి స్పృహ తెలిసిన తరువాత శోకం కట్టలు తెంచుకొన్నది. మౌనిలా గాంభీర్యంతో, ఆలోచనలతో అనంత్ జ్యోతివంక చూపు నిలిపాడు.

"జ్యోతి !"

అతని పిలుపుకు తిరస్కారంగా అతనివంక చూస్తూ అంది జ్యోతి —

'ఇహ ఈ జ్యోతి తో నీకేం పని ? చూశావుగా వెళ్ళు జ్యోతి ఎప్పుడూ వెలుగుతూనే వుంటుంది. దానికి నీ, నా అనే భేదం లేదు' విస, విసా అక్కడి నుంచి కదలబోయింది

'జ్యోతి ! దీపానికి ప్రమిద అవసరం ఎంతైనా వుంటుంది నేను ప్రమిదను. కాదనకు. నాన్నగారు చేసిన పనికి చాలా సిగ్గు పడుతున్నాను. నిన్ను నేను విడవగలనా ?

ఈ హఠాత్తు ధోరణికి అంతుచిక్కక, ఎలా చెప్పాలో తెలియక ఆగిపోయాను అంతే.'

అనంత్ గొంతు మృదుమధురంగా పలకసాగింది.

'మావయ్యా ! క్షమించండి. బావా! ఏర్పాట్లన్నీ చూడండి'

అనంత్ చూపు తండ్రిని తాకింది. ఆ చూపులో పీడని పట్టుదల, నిశ్చయం కనిపిస్తుంటే కుమారుడి మనసు తెలిసిన ఆ తండ్రి మిన్నకుండిపోయాడు మరలా పందిట్లో ఆనందోత్సాహం నిండుకున్నది

జ్యోతి మౌనానికి భయపడుతూ తల్లి, తండ్రి, అన్నగారు, వదినగారు చేరి అర్థింపుగా అడుగుతుంటే సమాధానం చెప్పలేని దానిలా నిలుచుండిపోయింది

అనంత్ జ్యోతిని సమీపించాడు 'జ్యోతి ! జరిగిన దానికి ఎన్నిసార్లయినా క్షమార్పణ కోరుకుంటాను ఊఁ! సమ్మతమేనా ?'

అతని మాటల్లోని లాలనకు కరిగిపోతూ, కనులలో మధురోహలు సిగ్గుచోటు చేసుకుంటుంటే తల దించుకున్నది జ్యోతి

వృక్షోపరిభాగానికంటూ ఎగసి అల్లుకున్న పూలలత, ఈ మహిళా జ్యోతిని చూసి కిలకిల నవ్వింది వెన్నెల ధారలలో, కళ్యాణ సందడిలో ★





## సినిమా విశేషాలు — జి.వి.జి.

### సెన్సార్ చేయబడిన చిత్రాలు

ఈ సంవత్సరం జనవరి నుంచి నవంబర్ 17 వరకు 131 తెలుగు, 124 తమిళం, 81 మలయాళం, 59 కన్నడ చిత్రాలు సెన్సార్ చేయబడ్డాయి

### చరిత చిత్రవారి చిత్రాలు

"రెండు చిత్రాలు ప్లాన్ చేశాం,' అన్నారు నిర్మాత తమ్మారెడ్డి వి కె ఈ రెండు చిత్రాలకూ కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సత్యానంద్, వేటూరి, జె వి రాఘవులు, సి చెంగయ్య, ఆదుర్తి హరనాథ్ వారి వారి శాఖలు నిర్వహిస్తారు ఫిబ్రవరిలో మొదలయ్యే చిత్రంలో మురళీమోహన్, చిరంజీవి నాయకులు జూన్—జూలై మాసాల్లో సెట్స్‌కు వెళ్ళే "మాయగాడు"లో చిరంజీవి సరసన నలుగురు నాయికలు ఎన్నుకోబడతారని తమ్మారెడ్డి భరద్వాజ వివరించారు

### ఆదిపరాశక్తి ఫిలిమ్స్

"డిసెంబర్‌లోనే పాటలు రికార్డు చేసి, షూటింగ్ కూడా ప్రారంభించాలనుకుంటున్నాం," అన్నారు నందినీ ఫిలిమ్స్ జి వి రామసుబ్బయ్య. ఆర్ జ గోవ్ కథ, స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వంలో ఓ బాబూరావు, ఓ వి లక్ష్మమ్మ ఈ చిత్ర నిర్మాతలు నూతన నటీనటులను పరిచయం చేస్తున్నట్లు రామసుబ్బయ్య తెలిపారు

### కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో గోపీకృష్ణా మూవీస్ కొత్త చిత్రం

హీరో కృష్ణంరాజు సమర్పించే చిత్రం నూతన వత్సరారంభంలో మొదలెట్టబడుతుందని ఆయన సోదరుడు, నిర్మాత యు. సూర్యనారాయణరాజు చెప్పారు.